రాజ్యాంగం-ముసాయిదా కమిటీ

రాజ్యాంగ ముసాయిదా కమిటీ :

ముసాయిదా కమిటీ 29 ఆగస్టు 1947న ఏర్పడింది. దీనిలో ముఖ్యమైన సభ్యులు

1. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
2. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
3. డాక్టర్ కె.ఎం. మున్షీ
4. ఎన్. గోపాలస్వామి అయ్యంగార్
5. సయ్యద్ మహమూద్ సాదుల్లా
6. బి.యల్. మిత్తర్
7. డాక్టర్ డి.పి. ఖైతాన్

(ఆనారోగ్య కారణాల వల్ల బి.ఎల్. మిత్తర్ స్థానంలో ఎన్. మాధవ రావును, డి.పి. ఖైతాన్ మరణం వల్ల ఆయన స్థానంలో టి.టి. కృష్ణమాచారిని నియమిం చారు) ముసాయిదా కమిటీకి సెక్రటరీగా ఎస్.ఎన్. ముఖర్జీ, అండర్ సెక్రటరీగా కె.వి.పద్మనాభన్‌లు వ్యవహరిం చారు.

ఎన్.మాధవరావు (ఒరిస్సా), సయ్యద్ మహమూద్ సాదుల్లా రాజ్యాంగ రచనలో ఏ విధమైన పాత్ర వహించలేదు. కానీ వారిద్దరు సమావేశాలకు క్రమంతప్పకుండా హాజరుకావడంవల్ల సాధారణంగా వారిని 'కోరమ్ ఫిట్టెస్టి పర్సన్'గా పిలుస్తారు.

ముసాయిదా చట్టం :

- మొదటి రాజ్యాంగ రచన ఆగస్టు 30, 1947 నుంచి ఫిబ్రవరి 13, 1948 వరకు జరిగింది.
- రూపొందించిన రాజ్యాంగ రచనను రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునికి సమర్పించిన తేది 20 ఫిబ్రవరి 1948.
- రాజ్యాంగ రచన మొదటి పఠనం నవంబర్ 4, 1948 నుంచి నవంబర్ 9, 1948 వరకు.
- రాజ్యాంగ రచన రెండో పఠనం నవంబర్ 15, 1948 నుంచి అక్టోబర్ 17, 1949 వరకు సుదీర్ఘ చర్చలతో, సుమారు 7,635 సవరణలు ప్రతిపాదించగా 2,473 సవరణలపై మాత్రమే చర్చ జరిగింది.
- రాజ్యాంగ రచన మూడో పఠనం 1949 నవంబర్ 14 నుంచి 26 వరకు జరిగింది.
- రాజ్యాంగ చట్టంపై 26 నవంబర్ 1949న రాజ్యాంగ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ సంతకం చేశారు.
- 26 నవంబర్ 1949 నుంచి భారత రాజ్యాంగం పౌరసత్వం, ఎన్నికలు, పార్లమెంట్, తాత్కాలిక ప్రొవిజన్స్, షార్ట్ టైటిల్ అనే ఐదు అంశాలతో అమలులోకి వచ్చింది.
- భారత రాజ్యాంగ చట్టంలో ప్రవేశిక, 395 నిబంధనలు, 8 షెడ్యూల్స్‌తో పూర్తిగా 26 జనవరి, 1950 నుంచి అమలులోకి వచ్చింది.
- రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నుకున్న స్త్రీల సంఖ్య - 15 మంది

  ఇందులో ముఖ్యులు

  సరోజిని నాయుడు (బీహార్)
  విజయలక్ష్మి పండిట్ (ఉత్తరప్రదేశ్)
  హేన్స్ మెహతా (బొంబాయి)
  దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (ఆంధ్ర ప్రాంతం)
- భారత రాజ్యాంగ రచనకు పట్టిన కాలం - రెండేళ్ళ 11 నెలల 18 రోజులు.
- ముసాయిదా చట్టం రూపకల్పనకు పట్టిన కాలం - 114 రోజులు
- ముసాయిదా కమిటీ తయారు చేయడానికి పట్టిన కాలం - 141 రోజులు
- భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అయిన మొత్తం ఖర్చు - రూ. 63,96,729

చట్టాలు-రాజ్యాంగాలు-తీసుకున్న అంశాలు

భారత ప్రభుత్వ చట్టం (1935)

ఫెడరల్ విధానం
గవర్నర్ కార్యాలయం
పబ్లిక్ సర్వీస్ కమిషన్
న్యాయశాఖ
అత్యవసర నిబంధనలు
పాలనా సంబంధ విషయాలు
ఆర్డినెన్స్

అమెరికా రాజ్యాంగం

స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయశాఖ
ప్రాథమిక హక్కులు
న్యాయసమీక్ష
ఉపరాష్ట్రపతి
ప్రవేశిక
రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానం

బ్రిటన్ రాజ్యాంగం

రూల్ ఆఫ్ లా
పార్లమెంటరీ విధానం
శాసన పద్ధతి
ఏక పౌరసత్వం

పార్లమెంటరీ రాయితీలు
రిట్‌లు జారీచేసే విధానం
ద్విసభా విధానం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

ఐరిష్ రాజ్యాంగం
ఆదేశిక సూత్రాలు
రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి
రాజ్యసభకు సభ్యులను నామినేట్ చేసే విధానం

కెనడియన్ రాజ్యాంగం
సమాఖ్యలో బలమైన కేంద్రం పద్ధతి
కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాలు
కేంద్రానికి అవశిష్ట అధికారాలు
సుప్రీంకోర్టుకు సలహాలిచ్చే అధికారాలు
కేంద్రం గవర్నర్లను నియమించే పద్ధతి
అవశిష్ట అధికారాలు

ఫ్రెంచి రాజ్యాంగం
గణతంత్ర రాజ్యం
ప్రవేశికలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

ఆస్ట్రేలియన్ రాజ్యాంగం
ఉమ్మడి జాబితా అంశాలు
వర్తకం, వాణిజ్యం అంశాల్లో స్వేచ్ఛ
పార్లమెంట్ ఉమ్మడి సమావేశం

జర్మన్ రాజ్యాంగం
అత్యవసర కాలంలో ప్రాథమిక హక్కులు రద్దు

యు.ఎస్.ఎస్. రాజ్యాంగం (రష్యా)
ప్రాథమిక హక్కులు
ప్రవేశికలో గల న్యాయ, ఆర్థిక, రాజకీయ భావాలు

జపాన్ రాజ్యాంగం
ఏర్పాటు చేసిన చట్టం విధానం

దక్షిణ ఆఫ్రికా రాజ్యాంగం
సవరణ విధానం
రాజ్యసభకు సభ్యుల ఎన్నిక విధానం

భారత రాజ్యాంగం - భాగాలు- నిబంధనలు

భాగాలు	అంశాలు	నిబంధనలు
1	కేంద్రం-రాష్ట్రాలు	1-14
2	పౌరసత్వం	5-11
3	ప్రాథమిక హక్కులు	12-35
4	ఆదేశిక సూత్రాలు	36-51
4A	ప్రాథమిక విధులు	51 ఎ
5	కేంద్ర ప్రభుత్వం	52-151
6	రాష్ట్ర ప్రభుత్వం	152-237
7	మొదటి షెడ్యూల్-రాష్ట్రం B భాగం (తొలగించారు)	238
8	కేంద్ర ప్రాంతాలు	239-242
9	పంచాయితీలు	243-243-(O)
9A	మున్సిపాలిటీలు	243P-243ZG
10	షెడ్యూల్, గిరిజన ప్రాంతాలు	244-244ఎ
11	కేంద్ర-రాష్ట్ర సంబంధాలు	245-263
12	ఆర్థిక, ఆస్తి, కాంట్రాక్టులు, వ్యాజ్యం	264-300 ఎ
13	వర్తక, వాణిజ్య అంశాలు	301-307
14	కేంద్ర, రాష్ట్రాల్లో సర్వీసులు	308-323
14A	ట్రైబ్యునల్స్	323A-323B
15	ఎన్నికలు	324-329A
16	ప్రత్యేక నిబంధనలు- కులాలు, తెగలు ఓబీసీ, ఆంగ్లో ఇండియన్‌లు	330-342
17	అధికార భాషలు	343-351
18	అత్యవసర నిబంధనలు	352-360
19	ఇతరమైనవి	361-367
20	రాజ్యాంగ సవరణలు	368
21	తాత్కాలిక మార్పులు, ప్రత్యేకపు నిబంధనలు	369-392
21	షార్ట్ టైటిల్, ప్రారంభం ఇతరమైనవి	393-395

భారత రాజ్యాంగ చట్టం - ముఖ్యాంశాలు

డా॥ బాబు రాజేంద్రప్రసాద్	- రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు
జవహర్ లాల్ నెహ్రూ	- గవర్నర్ జనరల్ ఎక్స్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్
సర్దార్ వల్లభాయ్ పటేల్	- ముఖ్యమైన కమిటీలకు అధ్యక్షుడు
బి.యన్. రావు	- రాజ్యాంగ సలహాదారుడు
కామత్	- సవరణలకు ముఖ్యుడు
నజీర్-ఉద్-దిన్-అహ్మద్	- విధులను పొందుపరచటంలో ప్రముఖుడు
సక్సేనా	- సలహాలివ్వటంలో పేరు కలిగినవాడు
కె.టి.షా	- అధ్యక్ష తరహా ప్రభుత్వంపై విమర్శకుడు

ముసాయిదా కమిటీ సభ్యులు - రచనలు

డా॥ బి.ఆర్. అంబేద్కర్	- డ్రాఫ్టింగ్ కమిటీచైర్మన్ రాజ్యాంగ చట్టం శిల్పి
అల్లాడి కృష్ణస్వామి అయ్యర్	- ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, సుప్రీంకోర్టు, హైకోర్టు
డా॥ కె.ఎం. మున్షీ	- ముసాయిదా రచన ఉద్దేశాలు,తీర్మానాలు, పద్ధతులు
ఎన్. గోపాలస్వామి అయ్యంగార్	- పాలనా విషయాలు భాషా కూర్పు
టి.టి కృష్ణమాచారి	- సమాఖ్య ప్రభుత్వ విధానం ఆర్థిక, అంతర్ రాష్ట్ర వాణిజ్యం

రాష్ట్ర విధాన పరిషత్

జాతీయ ఉద్యమంతో ముడిపడిన బ్రిటిష్ చట్టాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు మొదలైన వాటిపై ఐదు వరకు ప్రశ్నలుంటున్నాయి. భారత రాజ్యాంగం అమల్లో అనేక సమస్యలు, అనుభవాలు ఎదురయ్యాయి. గత 60 ఏళ్లలో ఆయా సందర్భాల్లో జరిగిన సంఘటనలు జనరల్ స్టడీస్ పేపర్‌లో ప్రశ్నలుగా రావడం మనం చూస్తున్నాం. దేశ కాలమాన పరిస్థితుల్లో సంభవిస్తున్న అనేక నూతన పరిణామాలు, కాల పరీక్షలను ఎదుర్కొన్న మన రాజ్యాంగం సవరణల ద్వారా కొన్ని మార్పులను కూడా తనలో ఇముడ్చుకొని అత్యంత సుదీర్ఘమైన రాజ్యాంగంగా మన ముందుంది.

విధాన పరిషత్

2007 జేఎల్ జనరల్ స్టడీస్ పేపర్లో రాష్ట్రాల్లో విధాన పరిషత్‌ను రాజ్యాంగంలోని ఏ అధికరణను అనుసరించి ఏర్పాటు చేస్తారు? అనే ప్రశ్నవచ్చింది. దీనికి సరైన సమాధానం 169వ అధికరణ. అయితే వివిధ పోటీ పరీక్షల జనరల్ స్టడీస్ పేపర్లను పరిశీలించినపుడు విధాన పరిషత్‌పై అనేక ప్రశ్నలొస్తున్నాయి. విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయాలన్నా లేదా రద్దు చేయాలన్నా పార్లమెంటు సాధారణ మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి. భారతదేశంలో విధాన పరిషత్‌లు కలిగిన రాష్ట్రాల సంఖ్య ఆరు. ఆంధ్రప్రదేశ్‌లో 2007లో తిరిగి విధాన పరిషత్‌ను ఏర్పాటు చేశారు. అందువల్ల విధాన పరిషత్ ప్రాధాన్యత సంతరించుకుంది.

విధాన పరిషత్ సభ్యుల సంఖ్య విధానసభ సభ్యుల సంఖ్యలో 1/3 వంతుకు మించరాదు. అదేవిధంగా కనిష్టంగా 40 మంది కంటే తక్కువగా ఉండరాదు. యూపీ అత్యధిక సభ్యులను కలిగి (108) ఉండగా... జమ్ము-కాశ్మీర్ సభ్యుల సంఖ్య (36) తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎంఎల్‌సీల సంఖ్య 90. విధాన పరిషత్ ఎగువసభ. అంతే కాకుండా ఇది శాశ్వతసభ కూడా. దానిని రద్దుచేసే అవకాశం లేదు. సభ్యుల పదవీకాలం ఆరేళ్లు. ప్రతి రెండేళ్లకోసారి 1/3 వంతు మంది సభ్యులు రిటైర్ అవుతారు. అంతే సంఖ్య స్థానాలకు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిపై ఎన్నికలు జరుగుతాయి. విధానసభకు పోటీచేసే అభ్యర్థులకు వర్తించే అర్హతలే విధాన పరిషత్ అభ్యర్థులకు వర్తించినప్పటికీ వయసు విషయంలో మాత్రం పరిషత్‌కు పోటీ చేసేవారు 30 ఏళ్ల నిండి ఉండాలి.

విధాన పరిషత్ సభ్యులను ఐదు విధాలుగా ఎన్నుకుంటారు. మొత్తం సభ్యుల సంఖ్యలో 1/3 వంతు మంది స్థానిక సంస్థల ద్వారా ఎన్నికవుతారు. 1/3 వంతు సభ్యులను విధానసభ ఎన్నుకొంటుంది. 1/6 వంతు సభ్యులను రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. 1/12 వంతు సభ్యులను ఉపాధ్యాయులు, 1/12 వంతు సభ్యులను పట్టభద్రులు ఎన్నుకొంటారు. ఈ ఎన్నికలను కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. 1985లో మన రాష్ట్ర విధాన పరిషత్‌ను ఎన్‌టీఆర్ ప్రభుత్వ కాలంలో రద్దు చేసేనాటికి పరిషత్ చైర్మన్‌గా సయ్యద్ ముఖసిర్ షా ఉన్నారు. ప్రస్తుత చైర్మన్‌గా ఎ. చక్రపాణి, డిప్యూటీ చైర్మన్‌గా మహ్మద్ జానీ కొనసాగుతున్నారు.

అధికారాల రీత్యా విధానసభతో పోల్చినప్పుడు పరిషత్‌కు ఎలాంటి ప్రాముఖ్యం లేదు. కేంద్రంలో రాజ్యసభ, లోక్‌సభల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనపుడు రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. కానీ రాష్ట్రంలో విధానసభ, పరిషత్‌ల మధ్య భేదాభిప్రాయాలు వచ్చినపుడు అలాంటి అవకాశం లేదు. విధానసభ సదరు బిల్లును రెండోసారి ఆమోదించాల్సి ఉంటుంది.

- రాజ్యాంగ సవరణలు మూడు రకాలు. మూడో పద్ధతిలో పార్లమెంటులో 2/3 వంతు మెజారిటీతో పాటు 1/2 వంతు రాష్ట్రాల రాష్ట్ర విధానసభలు మాత్రమే సవరణ ప్రక్రియలో పాల్గొంటాయి.
- రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు, దానిని అధికారం నుంచి తొలగించటంలో విధానసభ నిర్ణయమే అంతిమం.
- ఆర్థిక బిల్లులను విధానసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. వాటి ఆమోదానికి పరిషత్ 14 రోజుల కంటే ఎక్కువ సమయాన్ని తీసుకోరాదు.
- రాష్ట్రపతి ఎన్నికల్లో, రాజ్యసభ సభ్యుల ఎన్నికల్లో విధానసభ సభ్యులు మాత్రమే పాల్గొంటారు.
- రాష్ట్ర మంత్రిమండలి విధానసభకు మాత్రమే సమష్టి బాధ్యత వహిస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆర్థిక, అధికార బిల్లులు విధానసభలో వీగిపోయినట్లయితే ప్రభుత్వం రాజీనామా చేయాలి. కానీ విధాన పరిషత్‌లో వీగిపోయినపుడు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు.
- వేతనాల విషయంలో రెండు సభల సభ్యులు సమాన అధికారాలను కలిగి ఉంటారు.
- 1985లో మన రాష్ట్ర విధాన పరిషత్ రద్దు కోసం, 2007లో విధాన పరిషత్ ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టింది ప్రస్తుత కేంద్ర న్యాయశాఖామంత్రి హెచ్.ఆర్. భరద్వాజ్ కావడం యాదృచ్ఛికం.

ప్రాక్టీస్ బిట్స్

1. **విధాన పరిషత్‌కు సంబంధించి వాస్తవం కానిది?**
   ఎ) రద్దు చేయడానికి అవకాశం లేదు
   బి) ద్వైవార్షిక ఎన్నికలు జరుగుతాయి
   సి) పరిషత్ పదవీకాలం ఆరేళ్లు

డి) నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిపై ఎన్నికలు

2. విధానసభ ఆమోదించిన బిల్లుల విషయంలో విధాన పరిషత్ చేయగలిగేది?

ఎ) తిరస్కరించవచ్చు బి) తిరస్కరించలేదు

సి) 4 నెలలు బిల్లులను కాలయాపన చేయవచ్చు

డి) 14 రోజుల మాత్రమే నిలిపివేయవచ్చు

3. ఆర్థిక బిల్లులు విధాన పరిషత్‌లో వీగిపోతే?

ఎ) రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలి

బి) విధానసభ రెండోసారి ఆమోదించాలి

సి) ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు

డి) ప్రత్యేక కమిటీకి నివేదన

4. కింది అంశాల్లో రాష్ట్ర విధాన పరిషత్ పాల్గొనేది?

ఎ) రాష్ట్రపతి ఎన్నికల్లో

బి) రాజ్యాంగ సవరణలో

సి) రాజ్యసభ సభ్యుల ఎన్నికల్లో

డి) ఏదీ కాదు

5. గవర్నర్ విధాన పరిషత్‌కు ఎంతమంది సభ్యులను నామినేట్ చేస్తారు?

ఎ) 1/12 వంతు బి) 1/6 వంతు

సి) 12 మంది డి) 1/3 వంతు

6. ఏపీ విధాన పరిషత్ మొదటి చైర్మన్?

ఎ) అయ్యదేవర కాళేశ్వరరావు

బి) మాడపాటి హనుమంతరావు

సి) సయ్యద్ ముఖసిర్ షా

డి) బెజవాడ గోపాల్‌రెడ్డి

7. విధాన పరిషత్, విధానసభ రెండింటికీ అధిపతిగా పనిచేసిన వారు?

ఎ) ఎ. ఈశ్వరరెడ్డి బి) పిడతల రంగారెడ్డి

సి) సయ్యద్ ముఖసిర్ షా

డి) చక్రపాణి

8. కింది వాటిలో విధాన పరిషత్ లేని రాష్ట్రం?

ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర

సి) కేరళ డి) జమ్ము-కాశ్మీర్

9. విధాన పరిషత్ సభ్యులు ముందస్తు అనుమతి లేకుండా సభకు ఎన్ని రోజులు హాజరు కాకుంటే తమ సభ్యత్వాన్ని కోల్పోతారు?

ఎ) 30 బి) 60 సి) 90 డి) 45

10. మన రాష్ట్రంలో ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి విధాన పరిషత్‌కు ఎన్నికయ్యే సభ్యుల సంఖ్య?

ఎ) 8 బి) 10 సి) 12 డి) 16

11. విధాన పరిషత్‌కు, రాజ్యసభకు మధ్య గల ప్రధాన వ్యత్యాసం?

ఎ) సభ్యుల పదవీకాలం

బి) కనీస వయస్సు 30 ఏళ్లు

సి) ఆర్థిక బిల్లుల ఆమోదంలో సమాన అధికారాలు

డి) ఉభయసభల సంయుక్త సమావేశానికి అవకాశం

12. విధాన పరిషత్‌లో అతి తక్కువ సభ్యులను కలిగి ఉన్న రాష్ట్రం?

ఎ) కర్ణాటక బి) జమ్ము కాశ్మీర్

సి) మహారాష్ట్ర డి) బీహార్

13. రాష్ట్రపతిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులు?

ఎ) రాజ్యసభ, లోక్‌సభ, విధాన పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు

బి) రాజ్యసభ, లోక్‌సభ, విధాన పరిషత్ సభ్యులు

సి) రాజ్యసభ, లోక్‌సభ, విధానసభ సభ్యులు

డి) ఏదీ కాదు

14. కింది అంశాల్లో విధాన పరిషత్ అధికారాలు?

ఎ) రాజ్యాంగ సవరణ ప్రక్రియలో పాల్గొనటం

బి) రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనటం

సి) ఆర్థిక విషయాల్లో విధానసభతో సమానమైన అధికారాలు

డి) సాధారణ బిల్లులను నాలుగు నెలల పాటు నిలిపివేత

సమాధానాలు

1 సి	2 సి	3 బి	4 డి	5 బి
6 బి	7 బి	8 సి	9 బి	10 ఎ
11 డి	12 బి	13 డి	14 డి	